# "నిరాశ...."

"నాగశ్రీ"

మా అత్త కూతురు లలితంటే నాకెంతో యిష్టం. ఇష్టమంటే కాదు పంచప్రాణాలూ నా కన్న లలిత 3 ఏండ్లు చిన్న లలిత మా యింట్లోనే పెరిగింది. మా నాన్న కూడా చాలా గారాబంగా చూస్తుండేవాడు ఒక రోజుకూడా లలితతో మాట్లాడందే, లలిత మాట వినందే ఉండలేకపోయేవాణ్ణి స్కూలుకెళ్ళినా, షికారు కెళ్ళినా, మరెక్కడికి వెళ్ళినా యిద్దరం కలిసే పోతుండే వాళ్ళం హాయిగా స్వేచ్ఛగా ఆనందించేవాళ్ళం లలిత నేను ఒకే క్లాసు కూడాను ఇద్దరం ఒకే పంక్తిని ఒకరి ప్రక్కనొకరు కూర్చుని కండ్లతో చూసుకుంటూ భోజనం చేసేవాళ్ళం అప్పుడప్పుడు మా అమ్మ, మొగుడు పెళ్లాల లాగ అలా గుండాలి, అని అంటుఉండేది

ఇలాగు కొన్నాళ్లు కాలం పరుగెత్తింది

లలితకు 16 ఏండ్లు వచ్చాయి యిద్దరం స్కూలు ఫైనల్ ప్యాస్ అయ్యాము ఉన్నట్టుండి అకస్మాత్తుగా వాళ్ళమ్మ చనిపోవడం వల్ల లలిత మా యింట్లో ఉండక తప్పింది కాదు కాలేజీలో చేరాము కాలేజీకికూడా గేటు వరకు కలసే పోయేవాళ్ళం మిగిలిన ఆడపిల్లలు, మొగ పిల్లలు మా వైపు చూస్తుంటే నాకానందంగా ఉండేది. లలితకదోలా ఉండేది లలితని, లలిత యొక్క లలితమనోహర కోమల సౌందర్యాన్ని చూసి ముగ్ధుడనయ్యేవాణ్ణి గాలిలో మేడలు కట్టేవాణ్ణి లలిత "బావా" అని పిలుస్తే స్వర్గసుఖం అనుభవించేవాణ్ణి లలితంటే నాకసలు దేవత లలితను తలుచుతూ ఆనంద డోలికపై హాయిగ ఊగేవాణ్ణి ఒకనాడు మేము యిద్దరం కలిసి కాలేజీకి వస్తూంటే దారిలో లలిత తోడి స్నేహితులు చూసి పక పక నవ్వేరు ఎందుకో నాకర్థమయింది, కాని లలిత కర్థం కాలేదు "అదేమిటి బావా అలా నవ్వుతున్నారు" అని విలిపిగా లలిత నన్ను అడిగింది ఈ సారి లలిత నవ్విన నవ్వు నా జీవితాన్కి వజ్రకాంతిలా తళుక్కుమని మెరిసింది

"లలితా యీ నవ్వు చూడు" అని మొఖంలో మొఖం పెట్టి నవ్వాను లలిత ఎందుకో పెదమొహం పెట్టింది నాలో అసంతృప్తి రేకెత్తింది లలితవైపు జాలిగా చూసాను.

"బావా ఏం జాలిగాచూస్తున్నావు" అని లలిత అడిగింది

"ఇదంతా నీకోసం లలితా"

"అంటే" అనేసరికి కాలేజీ గుమ్మం దగ్గరకి వచ్చేసాము ఎవరి క్లాసు రూమ్‌లోకి వాళ్ళం వెళ్ళిపోయేము లెక్చరర్ చెప్పిన పాఠాలు నాచెవులకు వినపడ్డం మానేసాయి లలితవైపు చూస్తుంటే కాలం గడచి పోయేది క్లాసంతా తేనెతోటలో తేలినట్టుగా తోచింది

కాలేజీ విడిచారు మామూలుగా గేటువద్ద నా బంగారు శృంగారు లలితకోసం ఎదురు చూస్తూ నిలిచాను కాని అందరూ వచ్చినా లలిత జాడ గోచరించలేదు బుర్ర గిర్రుమంది అక్కడ నిలబడలేకపోయాను మనసులో కలవర పడుతూ యింటి ముహం పట్టాను కాళ్ళీడ్చుకొంటూ ఇంటివద్ద లలిత మా అమ్మ దగ్గిర బుర్ర వంచుకొని కూర్చుంది ఎందుకో ఆశ్చర్యపోయాను పొంచి వుండి విన్నాను

"లలితా ! ఏం అమ్మా, అలావున్నావు"

"అవునత్తా మా క్లాసు పిల్లలంతా "

"ఏమన్నారు అమ్మాయీ"

"హేళన చేస్తారు అత్తా."

"ఏం"

"బావతో కలిసి వెల్తుంటే వాళ్ళంతా నీ 'మొగుడా' అన్నారు" అనేసర్కి మా అమ్మ లలిత వైపు చూసి "ఏం బావ భర్త కాకూడదా" అంది

లలిత అమాయికత్వానికి ఏమనాలో నా కర్థం కాలేదు

"నేను బావతో కలిసి కాలేజికి వెళ్ళనత్తా" అంది

"అలాగేలే తల్లీ" అని అమ్మ వంటింట్లోకి పోయింది

వెంటనే నేను 'లలితా నాతో రావూ' అని బ్రతిమాలుతున్నట్లు ఆమెవైపు చూసాను కల కల లాడే చిరునవ్వుల లలిత మోము వెల వెల పోయింది సమీపాన్కి పోదామనుకున్నాను కాని ఎందుకో నా హృదయంలో ఏదో వెనక్కి తగ్గమంది "లలితా నామీద నీకు ప్రేమలేదా" అని అడిగాను

"లేకేం బావా, నీవు నాకు బావవి కాని భర్తవు కావు అంతే" అని బెదరి బెదరి లోనికి పోయింది

లలిత అప్పట్నుంచి నాతో కాలేజీకి కలిసి రావడం మానేసింది నన్ను చూసి దాక్కునేది నాకెంతో కష్టంగా ఉండేది నామనస్సు చివుక్కు మనేది లలిత లేని నా బ్రతుకు వెన్నెల లేని రాత్రిలాగ వుండేది. వ్యర్థ జీవితం లాగ గోచరించేది

ఒకనాడు ఒంటరిగా పార్కులోన్కి వెళ్ళాను పూవు లన్నీ వెక్కిరించి ముఖాలు ముడుచుకున్నాయి, అప హ్యించుకున్నాయి కొంచెం ముందుకు వెళ్ళాను అక్కడో కొలను చిన్నది ఉంది అందులో విలాసంగా చాపలు పడు తున్నారు పాపం అమాయిక చేపలు ఎఱను నమ్మి గేలాన్కి చిక్కుకున్నాయి చలిగాలి శరీరాన్ని గుచ్చు కుంటోంది వెనక్కు తిరిగాను ఇంటికి పోదామని 'అరె! నే నెంతగా ప్రేమించినా లలిత నన్నర్థం చేసుకోలేక పోయిందిగా' అని ఒక వేడి నిట్టూర్పు విడిచాను

వీధి గుమ్మంలో అమ్మ నిలబడి ఉంది నన్ను చూడ గానే "నాయనా లలితను వాళ్ళ నాన్న వచ్చి తీసుకు వెళ్ళాడురా" అనగానే నా నిండు ప్రాణాలు పైకి ఎగిరి పోయినట్టయ్యాయి తడబడుతూ నిశ్పృహతో గదిలోనికి వెళ్ళాను డ్రాయరుమీద కాగితాన్ని చూసాను దానిలో ఇలా వ్రాసి ఉంది "బావా! నీవు నాకు బావవే కాని భర్తవు కావు స్నేహాన్కి, ప్రేమకి చాలా దూరం వుంది పొరపాటు పడి పెడదారి పడుతున్నావు. ఇప్పటికైనా గ్రహించు బావా !"

నాలో నిరాశ తొంగి చూసింది కళ్ళు చీకట్లు క్రమ్మాయి పగలంతా రాత్రిగా తోచింది లలిత నన్ను ప్రేమించినా, నిరాకరించినా నేను మాత్రం నిరుపమానంతో ప్రేమతో ప్రేమించాను, ఆశించాను దానితో అంతిమ విశ్వాసం విడుస్తాను ప్రేమించిన నా విధి, నా కర్తవ్యాన్ని పాలించ మని ఉపోద్ఘాటించింది కుర్చీలో కూలబడ్డాను గడియారం వైపు చూస్తున్నా ముల్లు గిర గిర తిరిగిపోతుంది గడియారం కొట్టిన గంటలు నా హృదయంలో సుత్తి దెబ్బలులాగున్నాయి బుర్ర వంచుకొని కండ్లు మూసి ఆలోచనలో పడ్డాను

కాలం చెప్పకుండా పరుగెత్తింది నా గదిలో నేను కూర్చుని పుస్తకం తిరగేస్తున్నాను హఠాత్తుగా వీధిలో కేక. పోస్టుమేన్ రాక. ఆత్రుతతో కవరు విప్పాను జాగ్రత్తగా చదివాను ఇలావుంది "ప్రియమైన నాబావా! ఎల్లుండి నాపెండ్లి జరుగబోతోంది అత్తా, నీవూ కలసి ఆనందంగా నీ ముద్దుల లలితని ఆశీర్వదించడాన్కి రావా లని నేను నిన్ను కోర్తున్నాను ఇది రహస్యంగా వ్రాసాను నీకొక్కడికి వ్రాసాను ఇట్లు లలిత"

నిలువునా నీరయిపోయాను ఉత్తరం నాకుతెలియ కుండానే క్రింద జారిపోయింది Invitation card ని మా అమ్మకి అందిచ్చివేసాను మా అమ్మకూడా చదివింది కొంత నిరాశ చెందినట్లుగా నాకు కన్పడింది నావైపు నిరాశతో, నిస్పృహతో చూచింది

"నాయనా! అలాగున్నావేం"

"ఏంలేదమ్మా ఆ లలితకి పెళ్ళి అవుతోంది బయల్దేరమ్మా"

"నీకు రావడానికి ఇష్టమేనా నాయనా "

"అదేమిటమ్మా అలాగంటావు? నా లలిత నాలలితేగా పద" పెళ్ళికి బయల్దేరి వెళ్ళాము పెళ్ళి అతి వైభ వంగా జరిగింది అన్యోన్య దాంపత్యాన్కి మురిసి పోయాను నా కాయోగం లేనందుకు విధిని ఎంతగానైనా తిట్టుకున్నాను కల్యాణ మండపం, అందులో లలిత ప్రక్కని నేను కూర్చునట్లుగా నా కళ్ళకు గోచరించింది మ్రోగిన బాజాలు నన్నుడికిస్తునట్లు, ఊదిన సన్నాయి పరి హసించినట్లు, వర్ణించిన మంత్రాలు దెప్పి పొడిచి నట్లు తోచాయి ఏం చేస్తాను నా విడిదిలోన్కి పోయి విశ్ర మించాను నా కన్నం సహించనే లేదు సిగరెట్టు కాలుస్తూ వచ్చే పొగల సుడులతో సంభాషిస్తూ కూర్చున్నాను ఒక బంధము ముందుకు తోస్తూంటే రెండు బంధాలు వెనక్కు లాగుతున్నాయి జుట్టు చేతితో పట్టుకొని నేను, నామనస్సు అనుకోకుండా తగవులాడుకున్నాము ఇంతలో

"బావా , " అని లలిత పిలుపు నాకు తిరిగి తలపు

"ఆ అ"

"ఏం చేస్తున్నావు బావా అబ్బ ఎన్ని స్వేతకాష్టాలు కాల్చావు ."

"అవును అవునవును" ఆలోచిస్తూ జవాబిచ్చాను

## "ని రా శ. ."

"గుండె ఆరిపోదూ బావా" అని ఎంతో ప్రేమతో చెప్పినట్లు

"ఏనాడో ఆరిపోయింది లలితా నీవు లేని ఆ యింట్లో, యీ వంట్లో నా కంట్లో దీర్ఘ చీకట్లే"

"పొరపడకు బావా ఈ లలిత ఎప్పుడు బావ ప్రేమకు పాత్రురాలే నీతోనే పెరిగాను, నీతోనే చదివాను, నీతోనే ఆడాను ఎలా మరువగలమో మన స్నేహం "

"స్నేహమా లలి తా "

"అవును బావా నేను నిన్ను ప్రేమిస్తూనే యున్నాను" ప్రేమిస్తాను కాని బావా! నువ్వు 'బావవే' కాని భర్తవు మాత్రం కావు "

"ఆ "

"లేనిపోని ఆలోచనలతో బుర్ర పాడుచేసుకోకు నీ లలితను మరువకేం శెలవు వస్తాను " అని లలిత వెళ్ళిపోయింది నాలో జ్యోతి ఆరిపోయింది నా ఆశా రాజ్యంలో మేఘాలు దట్టంగా అలము కొన్నాయి తుపాను రేగింది ఒక్కక్షణమైనా ఉండకుండా మా అమ్మతో చెప్పి యింటి ముఖం పట్టాను నాలో ఎన్నో రైళ్ళు వేగంగా సాగిపోతున్నాయి చెయ్యి వేసి కలచి నట్లనిపించింది 'నిరాశ' మిగిలింది ఆశ ఆరిపోయింది ఇక నేను ఒక్కడినే ఆయింటికి ఈ కంటికి ఆకాశంలో చుక్క క్రిందకు రాలిపోయింది వికసించిన పుష్పం ముడుచుకు పోయింది తుమ్మెద యెగిరింది గాలి చల్లారింది వీధిలో "బ్రతికే నిరాశ పాలైపోయి" అని బిక్షకురాలు పాట, నాకు మిగిలింది 'నిరాశ' లలిత నన్ను "నిరాశ" సముద్రంలో ముంచి వెడలింది. అదే నా జీవితంలో తొలి తుది 'నిరాశ'


ఈ నాటి

క్రొత్త అందాలు

బుట్టచేతులు, లేసుమెడల రోజులు పోయివి— క్రొత్త రకపు జరీ అంచులతో సొగసైన చోళీల రోజులివి

సిల్కులన్నీ ఒకటి కాదు— క్రేపులన్నీ క్రేపు-డీ-షీను లంతకన్నా కావు మైసూరు సర్కారు క్రేపు చోళీలు, అసలైన క్రేపు-డీ-షీను నాణ్యతగల, నూటికి నూరు పాళ్లు స్వచ్ఛమైన మైసూరు సిల్కు నుండి తయారై-

హుందాతనము, సహజమైన తళతళలు కలిగి - దినసరి వాడుకకు చక్కగా మన్నెడివి

*

ఆకర్షణీయమైన నమూనాలలో
రమ్యమైన రంగులతో
అద్భుతమైన
అలంకారము
నిచ్చునవి.

*

నొక్కి అడగండి

మైసూరు సర్కారు

క్రేపు - డి - షీను.

మైసూరు గవర్నమెంట్ సిల్కు వీవింగు ఫ్యాక్టరీ, మైసూరు.